# మూటకచేరి

(6వపేజీ కొరవ)

చిత్రవృత్తిరిత్యాకూడా పురావస్తుపరిశోధనా వ్యాసంగంవల్ల అభిరుచి అభినివేశమూ కల్గిన యువకులున్నందువల్ల, మన జి.వ. పురావస్తు ప్రదర్శనశాలకు మోక్షం కల్గిస్తామనే ప్రయత్నం చేశారు.

ఐతే దిక్కెక్కడాల్పు వచిందంటే– మ్యూజియం మాట దేవుడెరుగ్గానీ వాళ్ళ కనీసం మొదట ఆఫీసుకే వస్తైక ఇల్లు దొరక్క ఇంత విశాలనగరంలో, నానా తంటాలుపడాల్సి వచ్చింది. ఎట్లా అయితే నేం, ఇటీవల మూలపేటలో ఒక ఇల్లు బాడుగకు తీసుకొని, ఆ శిల్పాలన్నిట్నీ అందులోకి తరలించారు. ఆ క్కతైనా వాట్ని భద్రంగా పద్ధతిగా ఏర్పాటుచేసే కొనే అవకాశంలేక, వరండాలో వరసగా నిలేసిపెట్టారు. అనేక, అక్కడక్కడా పడి వీధుల్లో కాలవగట్లమీద మురుగు గుంటల ప్రక్కన పడివుండిన కొన్నిశిల్పా లనుకూడా సేకరించి భద్రపరచారు.

ఇప్పుడిక ఆ శిల్పాలను చక్కగా ఆకర్షణీయంగా ప్రదర్శించాలంటే మ్యూజియంఏర్పాటుచేయాలి. మ్యూజియం ఏర్పాటుచేయాలంటే, అందుకు తగిన భవనం కావాలి భవనం కావాలంటే, అందుకు తగిన స్థలంకావాలి. స్థలంకావా లంటే, అందుకు తగినవారెవరైనా పూనుకొట్టుకోవాలి. ఒక్క పున్నాత్ముడెవ రయ్యా అంటే – మునిసిపాలిటీవారుగానీ, ప్రభుత్వంవారుగానీ, లేదా మన వదాన్యులుగానీ. వారు ఉచితంగా అరెకరానో ముప్పాతికెకరానో స్థలం ఇస్తే, అందులో వస్తాసైన భవనం కట్టింది, మ్యూజియం ఏర్పాటుచెయ్యడానికి పురావస్తుశాఖీయులు సిద్ధంగానే ఉన్నారు.

జిల్లాకేంద్రాంలో మ్యూజియం కట్టించం డానికి ప్రభుత్వం లక్షరూపాయలదాకా యిస్తుందట. కాబట్టి ఇప్పుడు స్థలందొరికితే, ఆ లక్ష తెచ్చుకొని సంవత్సరంలో మంచి భవనం కట్టి శిల్పాలనందులో అమర్చి, ఇంకా జిల్లాలో అక్కడక్కడా పడివున్న శిల్పాలను, దుమ్ములో దూళిలో కలిసి పోయి కనుమరుగై పోతున్న అనేకానేక శాసనాలనుకూడా సేకరించి అందులో భద్ర పరచవచ్చునని పురావస్తుశాఖీయుల పథకం.

ఐతే పాపం, వాటికి కొంచెం చేయూత నిచ్చేవారు, ప్రోత్సహించేవారే లేకపోయారు. ఎన్నో ఆర్భాటాలిస్తున్నారు; నగర్లు నెల కొల్పుతున్నారు; ఏవేవో సంస్థలకు ఉచి తంగా స్థలాలు కేటాయిస్తున్నారు. కాని మన పూర్వీకుల సంస్కృతికి కళానైపుణ్యా నికి ప్రతీకగానిల్చినశిల్పసంపదను దాచుకో డానికి, మన చరిత్ర శిథిల శకలాలను పదిలపరచుకోడానికి ఇంత విశాలనగ రంలో అరెకరా స్థలం దొరకలేదంటే, అది మన దౌర్భాగ్యమే!

* * *

నమ్మండీ నమ్మకపోండీ – ఇటీవలి రోజుల్లో నెల్లూరులో మరీ విపరీతంగా పెరిగిపోయిందీ, విచ్చలవిడిఅయిపోయిందీ ట్రాఫిక్కు. ఒకప్పుడెంతలీగ్గా వుండేవి మనరోడ్లు! ఎక్కడ రోడ్డుదాటాలన్నా విలాసంగా సునాయాసంగా దాటేస్తుండే వాళ్ళం. మరి ఇప్పుడో – వెనకాముందూ చూడాలి; అటూ ఇటూ చూసుకోవాలి; [illegible] కాచుకోవాలి; జాగ్రత్తగా ఒక్కొక్కడుగ్గుంచుకొని దాటాలి. అప్పటికైనా క్షేమంగా అవతలికి చేర్తుందని నూటికినూరుపాళ్ళు గ్యారంటీ లేదు కదా! ఇటు లారీయేమోలారీ, అటురిక్షేమో కార్లు; మధ్యలో 'యమునిమహిషపు లోహఘంటలు' వాయించుకొంటూ లొటా బస్సులు; ఈ సందులో రాకెట్లవలె రిక్షాలు, శరపరంపరమాదిరి సైకిళ్ళు! పైగా ఇటీవల స్కూటర్లసంఖ్య బరబరా పెరిగిపోవడంతో ట్రాఫిక్కు రామందాడి అయిపోయింది. మరీ సాయంకాలం ఐద న్నారా ఆరు దాటింతర్వాత చూడాలి– నెల్లూరు అర్జెంటుగా సిటీ అయిపోవడానికి సిద్ధమవుతూందానిపిస్తుంది. రోడ్డుప్రక్కన నిల్చొని గమనించండి; నిముషానికి కనీసం పాతికవాహనాలైనా వస్తూపోతుం టాయి.

ట్రాఫిక్కు ఇంతగా ఉగ్గ్రవైపోయినా ట్రాఫిక్ కంట్రోలుమాత్రం నానాటికీ తీసి కట్టుగానే తయారవుతూంది. పఠాళి వర్ణించినట్లు 'భరతనాట్యం బాడువున్న' ట్రాఫిక్ పోలీసులసంఖ్య చాలాతక్కువగా ఉంది. అసలీ వాహనాలరద్దీని వాళ్ళే మాత్రం అదుపులో వుంచలేకపోతున్నారు. వి. ఆర్. కాలేజి ఎదాళం ఒక పోలీసు వుంటాడు. అంతే; మళ్ళీ గాంధీబొమ్మదాకా ట్రాఫిక్కును కంట్రోల్ చేసే దిక్కుండదు. కనీసం రద్దీవేళల్లోనైనా రోడ్లమీద పోలీసు వుండి కంట్రోల్ చేస్తుందా అంటే అదీ లేదు. అసలు వాహనాలు తమంతటతాము ట్రాఫిక్ కంట్రోలు చేసుకోవల్సిందే తప్ప, ఒక పోలీసో గీలీసో వుండి కంట్రోలు చేస్తున్నట్టే ఉండదు.

—కొరవ 7 వ పేజీలో

M.B.B.S.
(ENTRANCE)
(BOTH FOR BOYS & GIRLS)
"క్రొత్తబ్యాచ్ ప్రారంభం" 6.6.77

తెలుగు మీడియం మరియు
ఇంగ్లీషు మీడియం

రాజు
ట్యుటోరియల్స్
(స్థా: 1943)
(వి. ఆర్. కాలేజి దగ్గర) నెల్లూరు-1.
— బ్రాంచి —
(ఫిష్ మార్కెట్టుదగ్గర)
పెద్దబజారు - నెల్లూరు.

ఉత్తమ వ్యవసాయ పరికరముల ఉత్పత్తిలో అనేక సంవత్సరములనుండి అగ్రగాములై పేరుప్రఖ్యాతులు
గడించిన కిర్లోస్కర్ యొక్క సలహా మరియు సేవగలిగి పేనోళ్ళ కొనియాడబడు

ప్రపంచ ప్రఖ్యాతిపొందిన కిర్లోస్కర్ ట్రాక్టరు 43 H.P. కొని

రైతోద్ధారకుడుగా పనిచేయుచున్న కిర్లోస్కర్ ట్రాక్టర్లకొరకు మధ్యప్రదేశ్, హర్యానా, పంజాబ్, మహా రాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో రైతులు క్యూలో కాచుకొని యుండి లక్షలాది ఎకరములు సాగుకు తెచ్చుకొని మహా భోగభాగ్యములతో తులతూగుచున్నారు.

ఈ ఘనలాభాలు ఆ రైతులు గడించుటకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కిర్లోస్కర్ ట్రాక్టర్లు తక్కువఖర్చుతో ఎక్కువ పనిచేయు సూత్రమే మూలకారణము.

ఈ కిర్లోస్కర్ ట్రాక్టర్లు కనీసం 5 సంవత్సరములలో 10,000 గంటలవరకు ఎలాంటి పెద్దరిపేర్లురావు.

1) మా కిర్లోస్కర్ ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నవారిని విచారించి లాభోగులు తెలుసుకొనవచ్చును.

2) తక్కు ఖర్చులతో రెట్టింపు పనిచేయుట, లక్షలు ఆదాయము చేయుట కిర్లోస్కర్ ట్రాక్టరుయొక్క ప్రత్యేకత.

ఇంతటి మహత్తర అవకాశము ఆంధ్రరాష్ట్ర రైతాం గము సద్వినియోగపరచుకొనుటకు వెంటనే ఈక్రిందివారిని కలుసుకోండి.




మీరు అధికలాభాలు పొందండి!
కిర్లోస్కర్ ట్రాక్టర్– D 4006 K

పశ్చిమ జర్మనీ సాంకేతిక సహకారంతో నిర్మింపబడినది.
ఎక్కువ పనిచేయడానికి అదర్శవంతమైన ట్రాక్టరు.
ఎయిర్ కూల్డ్ ఇంజను మరియు లూబ్ ఆయిల్ కూలర్ వుండుట ఒక ప్రత్యేకత!

కిర్లోస్కర్ ట్రాక్టరుయొక్క విశిష్టత—
★ దృఢమైన తయారు
★ డీజల్ మరియు రిపేరుఖర్చులు తక్కువ రెట్టింపుపని

బ్యాంకుద్వారా ఋణాన్ని పొందడానికి సహకరించబడును.

తయారుచేయువారు—
కిర్లోస్కర్ ట్రాక్టర్స్ లిమిటెడ్,
58, ఎం. ఐ. డి. సి. ఏరియా,
సాత్పూర్, నాసిక్ - 422007.

—నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు సేల్స్ అండ్ సర్వీసింగుకు అనుమతిపొందిన డీలర్లు—

శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కంపెని

Near Simla Hotel, Trunk Road: Phone 1104 : NELLORE-3

ప్రొ : అక్కిరెడ్డి రాజయ్య

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)